బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి
- సెక్టోరియల్ అధికారులు, ఎంపీడీవోలతో రివ్యూ

కలెక్టరేట్, మే6: లోక్‌సభ ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించాలని, ఈ నెల 13న పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెక్టోరియల్ అధికారులు, ఎంపీడీవోలతో సోమవారం రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్‌కు సరిగ్గా వారం గడువు మాత్రమే ఉందని, ప్రతి ఓటర్‌కు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ చేయాలని, గ్రామాల్లో ఇటీవల కాలంలో మరణించిన వారి వివరాలు పంచాయతీ కార్యదర్శి ద్వారా సేకరించి ఓటరు జాబితా నుంచి తొలగించాలన్నారు. కేంద్రాలను ఎంపీడీవోలు పరిశీలించి అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. కేంద్రాల వద్ద తాగునీరు, టాయిలెట్లు, నీడ కల్పించేలా టెంట్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అసెంబ్లీ సెగ్మెంట్‌లలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల, రిసెప్షన్ కేంద్రాల వద్ద సంబంధిత పోలింగ్ బృందాలకు సరైన పోలింగ్ సామగ్రి చేరేవిధంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, పోలింగ్ సామాగ్రి తరలించేందుకు అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని సూచించారు. పోలింగ్ సకాలంలో ప్రారంభించాలని, ముందుగానే మాక్ పోల్ పూర్తి చేయాలని, ప్రతి 2 గంటలకు పోలింగ్ వివరాలు రిపోర్ట్ చేయాలన్నారు. కార్యక్రమంలో సిరిసిల్ల సహాయ రిటర్నింగ్ అధికారి పూజారి గౌతమి, ఆర్డీవో రమేశ్, సెక్టార్ అధికారులు, సీపీవో శ్రీనివాసచారి, ఎంపీడీవోలు, కలెక్టరేట్ పర్యవేక్షకుడు శ్రీకాంత్, ఏవో రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలి

సీ-విజిల్ యాప్ ద్వారా ప్రజలు తమ దృష్టికివచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓటర్లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫొటోలు, లైవ్ వీడియోలను సీ-విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు. సీ-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై వంద నిమిషాల్లో బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని వెల్లడించారు.

పోటెత్తిన భక్తజనం

వేములవాడ రాజన్న ఆలయం సోమవారం భక్తులతో పోటెత్తింది. వేసవి సెలవుల దృష్ట్యా వేకువజాము నుంచే ధర్మగుండంలో స్నానాలు కోడె మొక్కు తీర్చుకున్నారు. పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. భానుడి ప్రతాపాన్ని సైతం తట్టుకుని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్జిత సేవల ద్వారా రాజన్నకు సుమారు రూ.18లక్షల ఆదాయం సమకూరగా, 40వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు వెల్లడించారు. అనుబంధ దేవాలయాల్లో కూడా రద్దీ నెలకొన్నది.

– వేములవాడ టౌన్, మే 6

సిరిసిల్ల రూరల్: బదెనపల్లిలో బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

ముస్తాబాద్: మండల కేంద్రంలో బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశాని హాజరైన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు

సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో గొట్టె ఆంజయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్



గాంధీచౌక్ వద్ద కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

- కార్నర్ మీటింగ్‌లు, మండల సమావేశాలు సక్సెస్
- వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని
- పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి కేటీఆర్ దిశానిర్దేశం

సిరిసిల్ల రూరల్, మే 6: కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలని లక్ష్యంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ చేపట్టిన కార్నర్ మీటింగ్‌లు, మండలస్థాయి సమావేశాలు విజయవంతం అయ్యాయి. వినోద్‌కుమార్‌కు మద్దతుగా సోమవారం సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్, గాంధీచౌక్, తెలంగాణచౌక్‌లో కార్నర్ మీటింగ్, తంగళ్లపల్లి ఎస్ఎస్ గార్డెన్, ముస్తాబాద్ మండలం సాయిదత్త ఫంక్షన్‌హాల్‌లో మండలాల బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశానికి రామన్న హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేయగా, పార్టీ శ్రేణుల్లో జోష్‌లో ఉన్నారు.

కారు గుర్తుకే ఓటేయండి..

తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలోని ఎస్ఎస్ గార్డెన్‌లో సోమవారం జరిగిన మండల బూత్‌స్థాయి సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్ చేసిన ప్రసంగం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి, మరో పది మందితో వేయించాలని సూచించారు. కార్యక్రమంలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ పడిగెల మానస, మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఏఎంసీ మాజీ చైర్మన్లు సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, పూసపల్లి సరస్వతి, వైస్ఎంపీపీ జంగిటి అంజయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, నాయకులు మాట్ల మధు, వేణుగోపాల్‌రావు, ఆవునూరి వెంకట్రాములు, మీరాల భాస్కర్ యాదవ్, అర్కుటి మహేశ్, గుండు ప్రేమ్‌కుమార్, అవధూత మహేందర్, పడిగెల రాజు, అబుబకర్, సాయి, ఎండీ తాజొద్దీన్, సిలువేరి చిరంజీవి, కొత్త సంతోష్‌గౌడ్, అంకారపు రవీందర్, మహిమల మోహన్‌రెడ్డి, అనిల్‌గౌడ్, బొడ్డు శ్రీధర్, సిలువేరి నర్సయ్య, అంజయ్య, రాంరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

ఇందిరమ్మకాలనీకి చెందిన బీజేపీ కార్యకర్తలు బూత్ స్థాయి సమావేశంలో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇక్కడ గాలి భాగ్యలక్ష్మి, వేముల కిషన్, శ్రీపతి శ్రావణి, చింతల సుజాత, బొడ్డుల మాధవి, అకినె శ్రీనివాస్, బూట్ల రాజేశం, వేముల రవి, మామిడాల రాజు, కూచన రేఖ, కళావతి, సువర్ణ, ఉమ, భాగ్యలక్ష్మి ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ముస్తాబాద్, మే 6: మండలం కేంద్రంలోని సాయిదత్త ఫంక్షన్‌హాల్‌లో మండల బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. తర్వాత మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి అబ్రవేని సాయిలు ఇటీవల మృతి చెందగా, వారి ఇంటికెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ముస్తాబాద్‌లో వడగండ్ల వానపడి స్తంభం విరిగిపడి ఘటనలో ఎల్సాని ఎల్లయ్య మృతి చెందగా, ఆయన భార్య రేణను ఓదార్చారు. వడగండ్ల వానతో టీ స్టాల్ పూర్తిగా ధ్వంసం కాగా, నిర్వాహకుడు కొండుగారి రవిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండలాధ్యక్షుడు బొంపల్లి సురేందర్‌రావు, పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, ఎంపీపీ జనగామ శరత్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు బాపురావు, నాయకులు కల్వకుంట్ల గోపాల్‌రావు, గాండ్ల సుమతి, గౌతంరావు, ఎర్రవెల్లి చంద్రశేఖర్‌రావు, అక్కరాజు శ్రీనివాస్, కొమ్ము బాలయ్య, చెవుల మల్లేశం, సర్వర్‌పాషా, అన్వర్‌పాషా, చీటి వెంకటనర్సింగరావు, దేవయ్య, దబ్బెడ రేణుక ఉన్నారు.

ముస్తాబాద్: మండల కేంద్రంలో రిటైర్డ్ పంచాయితీ కార్యదర్శి అబ్రవేని సాయిలు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కేటీఆర్

సిరిసిల్ల రూరల్: కస్బెకట్కూర్‌లో ప్రచారం చేస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ప్రజాప్రతినిధులు

కోనరావుపేట: కనగర్తిలో ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, నాయకులు

ఇల్లంతకుంట: ఓగులాపూర్‌లో ప్రచారం చేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

ప్రజల పక్షాన కొట్లాడేది బీఆర్ఎస్సే

- కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దాం
- వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం
- ఇంటింటా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

గంభీరావుపేట: కొత్తపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

సిరిసిల్ల రూరల్, మే 6: కరీంనగర్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను పెద్ద మనసుతో ఆశీర్వదించాలని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి తంగళ్లపల్లి మండలం కస్బెకట్కూర్, వేణుగోపాల్‌పూర్, గండిలచ్చపేట గ్రామాల్లో వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటికి వెళ్లి ఓటు అభ్యర్థించారు. తంగళ్లపల్లిలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బండి జగన్ ఆధ్వర్యంలో ఎంపీపీ పడిగెల మానస, మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఇంటింటా ప్రచారం చేశారు. పలు గ్రామాల్లో వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, పీఏసీఎస్ చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, నాయకులు కోడి అంతయ్య, సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, వలకొండ వేణుగోపాల్‌రావు, నీరటి బాబు, ప్రశాంత్ యాదవ్, సాయి, బల్లెపు సిద్ధన్న, అంకారపు రవీందర్, అంకారపు అనిత, పడిగెల రాజు, మాట్ల మధు, వేణుగోపాలరావు, ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి, బియ్యాల కొండల్‌రావు, జక్కుల రవీందర్, కురమ రాజయ్య, కుంటయ్య, అడ్డగట్ల భాస్కర్, విజయేందర్‌రెడ్డి, మిట్టపల్లి జవహర్‌రెడ్డి, మంద కనకరాజుగౌడ్, గనప శివజ్యోతి, మదన్‌రెడ్డి, లింగం, డాక్టర్ రవి, కర్నె బాలయ్య, మోతే మహేశ్, తాటిపాముల శ్రీనివాస్‌గౌడ్ ఓట్లు అభ్యర్థించారు.

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో..

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు. కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, పాతూరి రాజిరెడ్డి, ఒగ్గు ఉమ, రాజేశం, బుర్ర లక్ష్మి, బుర్ర మల్లికార్జున్, పోచవేని సత్య, పోచవేని ఎల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ జీల కిషన్‌యాదవ్, నాయకులు ఎరవెల్లి వెంకటరమణారావు, బాలరాజుగౌడ్, బూర తిరుపతి, పులి శ్రీనివాస్, మేడుదుల దేవయ్య, వీరగోని శ్రీనివాస్‌గౌడ్, షేక్‌అలీ, కంది భాస్కర్‌రెడ్డి, నర్మెట ప్రభుదాస్, అజయ్‌గౌడ్ ప్రచం చేశారు.

ప్రశ్నించేగొంతుకకు పట్టంకట్టండి: సిద్ధం వేణు

ఇల్లంతకుంట, మే 6: ఈ ప్రాంత సమస్యలు, నిధుల కోసం పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుక అయినటువంటి బోయినపల్లి వినోద్‌కుమార్‌కే కరీంనగర్ ఎంపీగా పట్టంకట్టాలని జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పిలుపునిచ్చారు. ఓగులాపూర్, వల్లంపట్ల, జవారిపేట గ్రామాల్లో సోమవార ఆయన వినోద్‌కుమార్‌కు మద్దతుగా పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ మల్లవ్వ, ఎంపీటీసీ ముత్యంరెడ్డి, నాయకులు కొమురయ్య, బాబు, నాగరాజు, కేవీఎన్ రెడ్డి, రాజు ఉన్నారు.

తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష: కొండూరి

గంభీరావుపేట, మే 6: తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష అని.. 2001 నుంచి నేటి వరకు ఆయన ప్రజల పక్షాన కొట్లాడుతున్నారని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. కొత్తపలి, శ్రీగాధ, రాజుపేట గ్రామాల్లో వినోద్‌కుమార్‌కు మద్దతుగా పార్టీ శ్రేణులతో ప్రచారం చేశారు. ఇక్కడ ఎంపీపీ వంగ కరుణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, నర్సింహులు, బాల్‌రెడ్డి, అల్లె సత్యం, రమేశ్, కిష్టయ్య, సుధాకర్‌రావు, గౌసొద్దీన్, సలీం, జగన్, జోగు రాజయ్య, చింతల సంజీవ్, మేడ రవి, గొడుగు దేవయ్య, ఉన్నారు.

వినోదన్నను ఆశీర్వదించండి: జడ్పీ చైర్‌పర్సన్

కోనరావుపేట, మే 6: కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్‌ను ఆశీర్వదించాలని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ పిలుపునిచ్చారు. కనగర్తి గ్రామంలో ఉపాధిహామీ పని ప్రదేశానికి వెళ్లి కూలీల ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య, వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, ఎంపీటీసీ లింగంపల్లి లక్ష్మి, సీనియర్ నేత న్యాలకొండ రాఘవరెడ్డి, తదితరులు ఉన్నారు.

మోసపూరిత పార్టీలకు గుణపాఠం చెప్పండి

బోయినపల్లి, మే 6: రాష్ట్ర ప్రజలను మోసం చేసే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు లోక్‌సభ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ నాయకుడు చెన్నాడి అమిత్‌కుమార్ పిలుపునిచ్చారు. దేశాయిపల్లితో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ మాజీ ఎంపీపీలు సత్తినేని భాగ్యలత, మాధవ్, జడ్పీటీసీ ఉమ, పార్టీ మండలాధ్యక్షుడు కొండయ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పెండ్యాల మహిపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, మల్లయ్య ఉన్నారు.

> ఈ ప్రాంత ప్రజల పక్షాన, కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసమైన కొట్లాడేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దామని వారు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా విస్తృత ప్రచారం చేశారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని గడపగడపకూ వివరించారు. కారు గుర్తుకే ఓటేసి వినోద్‌కుమార్‌ను మరోసారి ఆశీర్వదించాలని ఇంటింటా ఓట్లు అభ్యర్థించారు.

వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం

వేములవాడ రూరల్, మే 6: పలు గ్రామాల్లో వినోద్‌కుమార్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొస్కుల రవి, సెస్ డైరెక్టర్ దేవరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, మాజీ వైస్ చైర్మన్ వెల్మ బాల్‌రెడ్డి, మాజీ సర్పంచులు కట్కం మల్లేశం, సుమన్, కచ్చు పరశురాములు, నరేశ్, తిరుపతి, చంద్రమౌళి, బాలయ్య, బాపన్న ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, మే 6: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

రుద్రంగి, మే 6: వినోద్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎంపీపీ గంగం స్వరూపారాణి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం ప్రచారం చేశారు. ఇక్కడ నాయకులు గంగం మహేశ్, కంటి రెడ్డి, మాడిశెట్టి ఆనందం, ఉప్పులూటి గణేశ్, తలారి నర్సయ్య, బాబా, గొల్లెం నర్సింగ్, గెంటె ప్రశాంత్, నరేశ్, మోహన్, ఆకుల గంగాధర్ ఉన్నారు.

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ మానస, ప్రజాప్రతినిధులు, నాయకులు

వేములవాడ రూరల్: నాగయ్యపల్లిలో ఈజీఎస్ కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రుద్రంగి: వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న ఎంపీపీ స్వరూపారాణి, సెస్ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకులు

నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన

వేములవాడ, మే 6: వేములవాడ ఏరియా దవాఖానలో సోమవారం వైద్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కోరుట్ల ప్రభుత్వ దవాఖానలో సిబ్బంది, వైద్యుల విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా దాడి చేయడంతో తాము నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశామని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రేగులపాటి మహేశ్‌రావు, వైద్యులు తిరుపతి, సంతోష్‌చారి, అనిల్‌కుమార్, తిరుపతి సుభాషిని, సల్మాన్ ఉన్నారు.

వేములవాడ ఏరియా దవాఖాన ఎదుట నిరసన తెలుపుతున్న వైద్యులు

'ఉపాధి' పనికి రండి

బోయినపల్లి, మే 6: అర్హులైన ప్రతిఒక్కరూ ఉపాధిహామీ పనులకు రావాలని కోరుతూ సోమవారం మాన్వాడ గ్రామంలో అధికారులు డప్పుచప్పుళ్లతో ఇంటింటికి వెళ్లి పథకంపై అవగాహన కల్పించారు. గ్రామస్తులకు బొట్టుపెట్టి ఉపాధిహామీ పనికి రావాలని కోరారు. ఇక్కడ ఈజీఎస్ ఏపీడీ నర్సింహులు, ఏపీవో సబిత, పంచాయతీ కార్యదర్శి రాజశ్రీ, తదితరులు ఉన్నారు.

రాజన్నను దర్శించుకోనున్న ప్రధాని

వేములవాడ, మే 6: ప్రధాని నరేంద్ర మోదీ వేములవాడ రాజన్నను బుధవారం దర్శించుకోనున్నారు. ఈ మేరకు కేంద్ర సిబ్బంది భద్రతా చర్యలకు ఉపక్రమించారు. ప్రధాని హోదాలో మొదటిసారిగా వేములవాడ రాజన్నను మోదీ దర్శించుకుంటున్నారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికల సభలో పాల్గొననున్నారు. ఇక వేములవాడ రాజన్న ఆలయ ధర్మకర్తగా పనిచేసిన కరీంనగర్ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు ప్రధానమంత్రి పదవిని చేపట్టి దేశ ప్రజలకు సేవలందించారు. మొట్టమొదటిసారిగా ప్రధాని హోదాలో మాత్రం మోదీయే స్వామివారికి కోడెమొక్కు చెల్లించి ప్రత్యేక పూజలు చేయనున్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకుందాం

బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్న లింగమూర్తి, నాయకులు

వేములవాడ, మే 6: బీసీల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి పని చేసినందున లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందామని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పిలుపునిచ్చారు. వేములవాడ పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుక, విద్యావంతుడు, విశేష అనుభవం కలిగిన కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఇక్కడ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ పెంట అజయ్‌పటేల్, కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి కాల్వ మధుబాబు, నాయకులు మహేందర్‌యాదవ్, గడ్డి మల్లేశ్‌యాదవ్, లింగం రాజేశ్, ఉరిడి బాపిరెడ్డి, శ్రీధర్, జీ శ్రీకాంత్, పార్వతి మహేశ్, సాయికృష్ణ, దేవయ్య, గవాస్కర్, రాజు, రమేశ్, పరశురాములు, నాగరాజు ఉన్నారు.

20 ఏండ్లకు ఆత్మీయ కలయిక

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వేములవాడ, మే 6: పట్టణంలోని గీతా విద్యాలయంలో పదో తరగతి చదివిన విద్యార్థులంతా (2003-04 బ్యాచ్) 20ఏండ్ల తర్వాత కలుసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా ఒకరిని ఒకరు పలుకరించుకొని పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఇక్కడ ఉపాధ్యాయులు దేవీప్రసాద్ రమేశ్, జితేందర్, దేవేందర్, రాజేందర్, భాను ప్రతాప్, శశికాంత్, అమ్మాయి, రజిత, రామ్‌కుమార్, మహేశ్, పూర్వ విద్యార్థులు ఉన్నారు.

రైల్వేలైన్ భూనిర్వాసితుల ఆందోళన

వేములవాడ, మే 6: కొత్తపల్లి- మనోహరాబాద్ రైల్వేలైన్‌లో భూమి కోల్పోతున్న వారి కుటుంబాల్లో ఒకరికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు. పట్టణంలోని మున్నూరుకాపు నిత్యాన్నదాన సత్రం వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, ఎంపీ బండి సంజయ్ ప్రధాని మోదీకి దృష్టికి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఇక్కడ కూరగాయల దేవయ్య. తిరుపతి, మల్లేశం, మిట్ట నర్సయ్య, రెండుమిద్దెల వేణు, ఎల్ రాజు, అంజయ్య, సుమన్ ఉన్నారు.

గడ్డివాములు దగ్ధం

ఎల్లారెడ్డిపేట, మే 6: తిమ్మాపూర్‌లో బీమరి నర్సయ్యకు చెందిన గడ్డివాముతో పాటు పైపులు, మోటరు, స్టాటర్లు ప్రమాదవశాత్తు సోమవారం కాలిబూడిదయ్యాయి. అలాగే శని, ఆదివారాల్లో గ్రామానికి చెందిన పట్వారి బాలయ్య, రమేశ్, కుర్మ శంకర్, అల్లె నర్సయ్య, కొలకాని దేవయ్యకు చెందిన గడ్డివాములు, గుడిసెలు, మోటర్లు దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు. బాధిత రైతు కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

VEHICLE FOR SALE

★Volkswagen Polo, Model: 2017, Veh No. TS07FM2822 Contact: Indusind Bank Cell: 9493260274.
NTK-311232

VEHICLE FOR SALE

★Hyundai XCENT, DIESEL Model: 2015, Veh No. TS22G8544 Contact: Indusind Bank Cell: 9493260274.
NTK-311233

LOST

★Daravath Ravi, S/o. Vasuram, Devunigutta Thada Racharla Gollapally, Yellareddypet Mandal, Rajanna Sircilla Dist, my passport V3774953, Lost travelling from Devuni Gutta Thanda to Gollapally any found call me 9848733184.
NTK-311455

CHANGE OF NAME

It is for General Information that I, **Madasu Sai Teja** S/o Madasu Sudhakar & Sharada R/o H.no. 8-1-422, Hanuman Nagar Godavarikhani, Ramagundam Mandal, Peddapalli Dist., 505209 Telangana. was adopted by **Punem Bhadramma** Residing at R/o H.no. 8-1-422, Hanuman Nagar Godavarikhani, Ramagundam Mandal, Peddapalli Dist., 505209 Telangana **on 25-04-2013** at Hanuman Nagar Godavarikhani through **O.S no. 147/2013** in the court of Hon'ble Junior Civil Judge at Godavarikhani.

Now, I hereafter be known as **PUNEM Sai Teja** S/o **PUNEM Bhadramma** Resident of H.no. 8-1-422, Hanuman Nagar Godavarikhani, Ramagundam Mandal, Peddapalli Dist., 505209 Telangana

CHANGE OF NAME

★I, **MOOTA MOUNIKA** D/o MOOTA BHUMAIAH, R/o. 3-191, JABITHAPUR, JAGITYAL, TS Changed My Name As **